అట్లపిండి

-చలం

నా చిన్నతనంలో మాకు ఒక నాయనమ్మ వుండేది. ఆమె పేరు వెర్రిబామ్మ. కాని అట్లు బహు ప్రశస్తంగా వొండేది. ఆవిడ చేస్తే ఇంతవరకు ఒకసారిగా, పాతికట్ల కంటే, తక్కువ తిన్నవాడు లేడు. మాలో ఆమెని అందుకనే అట్ల బామ్మ అనే వాళ్ళం. ఎల్లా చేసేదో ఆ పిండిలో 'ఏం కలిపేదో' ఎవరికీ తెలియదు. ఒకసారి నేను మా చెల్లెలు గారి ఊరు వెళ్ళుతున్నా. మా చెల్లెలు గర్భిణీతో ఉండి బామ్మ అట్లు తినాలని వుందని ఉత్తరాలు రాస్తోంది.



బామ్మ ఏం చేసిదంటే, పిండి కలిపి, ఒక పెద్ద సత్తెప్పాలలో వేసి, సిబ్బి బోర్లించి, గుడ్డ వాసిన కట్టి, నన్ను ముందు తీసుకెళ్ళమంది. మర్నాడు తను బయ లుదేరి వస్తానంది. చేబ్రోల్లో మధ్య ఒకరోజు దిగాను. మర్నాడు తెల్లవారి రైలుకొచ్చి, మూటా గిన్నె పెట్టుకుని, ప్లాటుఫారం మీదనుంచున్నా. దగ్గిర వున్న వాళ్ళం దరూ మూటలూ ట్రంకులూ మోసు కుని దూరంగా పోతున్నారు. కారణం తెలియక, ఎందుకన్నా మంచిది పోనీ అని, నా మూటా గిన్నా తీసుకుని, నేనూ వాళ్ళ వెనకాల వెళ్ళి నుంచున్నా. వాళ్ళు నాకేసి కోపంతో చూసి వెనక వొదిలిన చోటికే వెళ్ళి మళ్ళీ నుంచు న్నారు. ఆలోచించా ఎందుకనిట్లా ఏడిపి స్తున్నారని. ఒకవేళ ఈ అట్లపిండి వాస నేమో. కాని మా ఇంట్లో వాళ్ళందరికి చాలా అలవాటే. అదిగాక ఆ వాసన తగిలేటప్పటికి సంతోషం కూడాను. ఈ కాస్త భాగ్యానికే ఇంత హడావిడా ఎంత సుకుమారం అబ్బా అనుకున్నా.

రైలంతా కిక్కిరిసి వుంది. నేనెక్కిన పెట్టెలో ఆ వూరి వాళ్ళెవరూ ఎక్కలేదు. వాళ్ళు కనిపెట్టే వున్నారు. నేనెక్కడ యెక్కు తానో చూస్తో.

నేనెక్కిన చోట ఇది వరకే పదిమంది వున్నారు. చోటు లేదన్నారు. కాని నా తప్పాల ముందు తోసి, వెనకాల నేనూ ఎక్కాను. తప్పాల పైన బల్ల మీద పెట్టి, ఇద్దరు లావాటి వాళ్ళ మధ్య యిరికి, చాలా వుక్కగా వుందండీ యివాళ అన్నాను. రెండు నిమిషాలయింది ఒక ముసలాయన ఇటు అటు కదలడం మొదలు పెట్టాడు. ''చాలా ఉక్కగా వుందండీ యిక్కడ'' అని పెద్ద ట్రంకోటి మోసుకుని బయటికి బయలుదేరాడు. ''ఇంకోచోట అసలు ఒకరి మీద ఒకరు నుంచున్నారండి'' అన్నా ఆగలా. రెండో లావాటాయన కూడా లేచి వెనకాల వెళ్ళాడు. ఒకర్ని ఒదిలి ఒకరు ఉండలేరు గాబోలు అనుకొని హాయిగా సర్దుకున్నాము. ఇంతలో తక్కిన వారందరూ ''హూ. హూ'' అని ముక్కుల్తో అనడం మొదలుపెట్టారు. ఒకాయన మీద తెల్లని బొట్టుపడ్డది, పైకి చూస్తే తప్పాల్లో పిండి కారుతోంది. బండి అంతా పరిమళం. అర్థాత్తుగా ఒకమాటైనా ఆడకుండా, పలుగురు లేచి బస్తాలు, ట్రంకులు దింపుకుని బయిటికి నడిచారు. మిగిలిన వాళ్ళం హాయిగా కాళ్ళు జాచుకున్నాం. మిగిలిన వాళ్ళల్లో ఒక బ్రాహ్మడు, శవాలు మోసే వాడిలాగున్నాడు. ''కుళ్ళిన పసిపిల్ల శవం వాసన'' అన్నాడు. ఆ మాటల్తో అదిరిపడి, ఇంకా ముగ్గురు లేచి, ఒకళ్ళ కాళ్ళకి ఒకళ్ళు అడ్డం పడుతో, బండిలోనించి కిందికి దొర్లారు. రైలు కదుల్తోంది. ఆఖరికి ఆ బండికల్లా నేనూ పచ్చకోటాయనా మిగిలాను. ''ఏమిటండీ ఈ కొంచానికి యింత అడావిడి చేస్తారు వీళ్ళు: అంతా వేషం!'' అన్నాడు. ఆయనకి చాలా జలుబు చేసింది. కాని రైలు బయలు దేరిన కాసేపటికల్లా, ఒక్కసారి గాలి రివ్వున కొట్టేప్పటికి, చాలా బాధప డడం మొదలుపెట్టాడు. ఆ జలుబూ గిలుబూ వొదిలిపోయింది. తరవాత స్టేషనులో కాఫీ తాగొస్తానని దిగి ఇంకో బండిలో ఎక్కేశాడు. చాలా నీచమయిన పని చేశాడనుకున్నా.

తరవాత, బండీ అంతానాదే. ప్రతి స్టేష నులో మనుషుల్ని హాయిగా వొక్కణ్ణే అటూ ఇటూ చూస్తే నిశ్చింతగా కూచున్న నన్నూ నా బండిని చూసి, కళ్ళుకుట్టి, ''ఒరేయ్ శంకరయ్యా! కాళీ బండిరా. ఇట్లారా, అవి ట్రంకులూ, సంచులూ మోసుకొచ్చి తలుపు తెరచి మెట్లెక్కి ముక్కుతో ఇటూ అటూ వూది, బండికేసి నా మొహంకేసి, చూసి అమాంతం వెనకాల వాళ్ళమీద విరుచుకుపడేది. అందరూ అంతే. ప్రతి స్టేషను దగ్గిరా అంతే ఏమెరగనట్టు, అటుకేసి మొహం తిప్పేసి కూచున్నా. రయిలు కదలుతున్నా, అట్టే వుండిపోయినారు గాని, నా బండిలో మాత్రం ఎక్కలేదు.

గిన్నె దించుకుని, హాయిగా, గోదావరి స్టేషన్‌లో దిగాను. కూలీ మా యింటిదాకా ఒక అణాకి గిన్నె మోసుకొస్తానన్నాడు. గిన్నె నెత్తిమీద పెట్టాను.

ఆదిలోనే హంసపాదు



నెల్లూరు వెంకటగిరి రాజా వారి ఉన్నత పాఠశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేసిన నేలటూరి పార్థసారథి అయ్యం గారు గొప్ప పండితుడు. ఆయన 'ఆమ్నాయ కళానిధి'' పేరుతో ఆంధ్ర మహా భారతంలోని ఉద్యోగ - స్త్రీ - శాంతి పర్వాలకు టీకా తాత్పర్యా లను వ్రాసి ప్రచురించారు. అయితే పార్థసారథి అయ్యంగారికి వైష్ణవ ఛాందసం చాలా ఎక్కువగా వుండడంతో 'శ్రీయన గౌరి నా బరగు' అనే పద్యంతో 'గౌరి' అనే పదానికి అర్థం చెప్పకుండా వదిలేశారు.

ఈ గ్రంథాన్ని శ్రీ పూండ్ల రామకృష్ణయ్య తమ 'ఆముద్రిత గ్రంథ చింతామణి'' పత్రికలో తీవ్రంగా విమర్శిస్తూ సుదీర్ఘమైన సమీక్షా వ్యాసం వ్రాశారు. ఆ వ్యాసానికి 'ఆమ్నాయ కళా నిధికి ఆదిలోనే హంస పాదు' అని శీర్షిక పెట్టారు. అది ఎంత ప్రాచుర్యం పొందిందంటే ఆ శీర్షిక ఒక లోకోక్తిగా తెలుగుదేశంలో నిలిచి పోయింది.

దించాడు. ''రానండి'' అని, వెళ్ళిపోయాడు. ఇదంతా చూస్తున్న ఇంకోడు ఆలోచించి, రెండణాల కొస్తానన్నాడు. గిన్నె నెత్తిన పెట్టుకున్నాడు. కష్టంతో బళ్ళదాకా నడిచాడు. దింపాడు. ''నా చాతకాదండి బాబూ'' అని వెళ్ళాడు. ''పావలా యిస్తానని'' కేకేశా. మాట్లాడకుండా నెత్తిమీదగుడ్డ తీసుకుని, వాసన చూసుకుంటూ, పోతున్నాడు.

ఆఖరికి అర్థరూపాయికి బండి మాట్లాడుకొన్నాను, వాడు మాత్రం వొదలదలచుకోలా. అసలు రెండణాల మామూలు. మా చెల్లెలుగారింటికి ఒక ముహం తరువాత ''బాబూ కేవుచాలదు. ముప్పావలా యిప్పించాలి'' అన్నాడు. కొంచెం దూరం తోలాడు. ''ఒక రూపాయి యిచ్చినా కష్టం చాలదు'' అని ఆపాడు. ఏం కష్టం అది అతనికే తెలియాలి. ఎంత కష్టంగా లేకపోతే, అంత నశ్యం పీలుస్తాడు సరేనన్నా, ఏం చెయ్యను, అంతకంటే మళ్ళీ రూపాయిన్నర కావాలి అనబోతున్నాడు. ఇంతలో గోదావరి మీద నించి గాలి విసరింది ఎద్దు వైపు. ఎద్దు పరుగు మొదలుపెట్టింది. గుర్రం పనికి రాదు. వెనకనించి ఏం వస్తూందనుకొన్నదో, ఏమిటో బండి ఎవరి మీదనించన్నా పోతుందనుకొన్నా, కాని బండిరాకముందే, గాలి తగలగానే ఎక్కడున్న వాళ్ళు అక్కడే ఇళ్ళల్లోనికి, దుకాణాల్లోకి, పక్క సందుల్లోకి తప్పుకున్నారు. ఇంటి దగ్గర బండి ఆగితేనా నలుగురు ఎద్దుని పట్టుకున్నారు. ముక్కులవతలికి తిప్పేసి. అప్పటికీ ఆగక పొయ్యేదే బండివాడు దూకి ఎద్దు ముక్కుకి గుడ్డ కప్పేసి, నశ్యం వాసన చూపించకపోతే, ఇంటిలోపలికి వెళ్ళాను గిన్నా నేనూ. చెల్లెలూ పిల్లలూ పరిగెత్తుకుంటూ ఒచ్చారు. ''అన్నయా'' అనీ, ''మామయ్యొచ్చాడు, మామయ్యొచ్చాడ'' నీ గదిలోకి. గుమ్మం దగ్గిర అందరూ తటాలున ఆగారు. కష్టం మీద మా చెల్లెలు మాత్రం మొహం మీద పమిటకొంగు కప్పుకొని వచ్చి, యేడుస్తో నన్ను కావలించుకొని, ''అన్నయ్యా! యెందుకు దాస్తావు చెప్పు నాతో యేం ఘోరం జరిగిందో'' అంది. ''ఏం లేదమ్మా బామ్మయిచ్చిన అట్లపిండి'' అన్నాను.

బామ్మ రాత్రికూడా రాలేదు. మూడు రోజులు చూశాం రాలేదు. ఏం కదిపితే ఏమవుతుందో అని ఆ గిన్నెని అట్లానే వుంచాం. ఆ తలుపు మాత్రం గొళ్లెం వేసి, తాళంవేసి, శీలు చేసి, చిల్లుల్లో గుడ్డపేలికలూ అవీ కుక్కాము. ఎవరం ఆ వేపు పోలేదు. నేను స్నానం చేసి, సబ్బుతో కడుక్కున్నాను. కాని ఇంకా బజార్లల్లో నా గాలి తగలగానే మనుషులు, కలెక్టరు మోటారు ముందు తప్పుకునేట్టు, తప్పుకోటం, మానలేదు. రెండు రోజులుండి మా చెల్లెలు, అట్ల ఆశ వదులుకుని ఇంక వూరుకోలేక ''ఈ పిండి బామ్మ యేం చెయ్యమంది'' అని అడిగింది. ''ఒచ్చిందాకా, ముట్టుకోకుండా అట్లానే వుంచమంద''న్నాను. చెప్పడమెందుకు: దాన్నెవరు కదిలిస్తారంది మూడు రోజులూ అయింది. పిల్లలు కొంచెం నలతగా కనపడ్డారు. ఆడుకోరు. అక్కడక్కడ దిగులుగా చతికిలబడతారు చంటిపిల్ల కారణం లేకుండా మారాంపట్టి యేడుపు. బామ్మకి ఉత్తరాలు రాశాం రిప్లయి ప్రీపెయిడు టెలిగ్రాములిచ్చాం! జవాబు రాలేదు. నాలుగో రోజున మా చెల్లెలంది ''ఒక రూపాయి ఇచ్చి, దీన్ని అవతలపారేయిస్తే బామ్మ కోప్పడుతుందా'' ''ఆ, తప్పకుండా కోప్పడుతుంది. ఎన్నడూ ఇంక అట్లు చెయ్యదు. నవ్వదు. మాట్లాడదు. మన మొహం చూడదు. అయినా రూపా



కవి వృషభుడు

సంగీతం, సాహిత్యాలలో ప్రతిభగల ఆదిభట్ల నారాయణదాసుగారు చాలా రీవిగా వుండేవారు. నిండైన విగ్రహం, ఆజానుబాహువు, బుగ్గమీసాలతో చాలా హుందాగా కనిపించేవారు. ఒకరోజు నలుగురైదుగురు శిష్యులతో విజయనగరం వీధిన నడిచి వెళ్తున్నారు. విద్యల భోజుడుగా వాసికెక్కిన ఆనంద గజపతి మహారాజు వాహ్యాళికి వెడుతూ దాసుగారికి ఎదురు పడ్డారు. ఆనంద గజపతి ఏదో ఒక మందహాసం చేసి వెళ్ళిపోతే ఎలా వుం(డే)(దో) దాసుగారిని చూడగానే ''ఎక్కడికి కనివృషభం ఇలా బయలు దేరింది'' అన్నారు. అందుకు నారాయణదాసు క్షణమైనా ఆలోచించకుండా- ''ఇంకెక్కడికి- తమవంటి కామధేనువు వద్దకే...'' అన్నారు. ఆనంద గజపతి రసహృదయుడు కనుక దాసుగారి సమయస్ఫూర్తిని మెచ్చుకున్నారు.

యికి ఎవడు పారేస్తాడు ఒట్టిపేనిక్కి పది రూపాయలు తీసుకుంటాడే'' అన్నాను.

వాసన ఇల్లంతా వ్యాపించింది. పెద్దమ్మాయికి విరోచనాలు అబ్బాయికి జ్వరం చిన్న పిల్లకి పొంగు మా చెల్లెలికి ఆరో నెలనే నెప్పులు. ఏం చెయ్యం ఎవరితో చెప్పకుండా ఇల్లు తాళంవేసి, సత్రానికి పోయాము.

ఇన్నాళ్ళు మా బావ వూళ్ళో లేడు. మేము సత్రానికెళ్ళిన మర్నాడు వూళ్ళో దిగి ఇల్లు తాళం వేసుంటే మమ్మల్ని వెతుక్కుంటూ వొచ్చాడు. అతని వెనకాల పెద్ద గుంపు. చుట్టుప్రక్కల వాళ్ళందరూ ''ఇల్లు తెరుస్తారా లేదా లోపల నూరుకూనీలన్నా జరిగాయి. మరియాదస్తులనుకున్నాను. సత్రానికొస్తే దాగుతుందా!'' అని ఒకటే అరుపులు. మునిసిపాలిటీ వారు ఇల్లు తగల పెట్టటానికి సిద్ధంగా ఉన్నారు. ఏం చెయ్యం జబ్బు పిల్లల్నేసుకొని వెనకాలకెళ్ళాము.

అర్ధరాత్రి నేనూ మా బావ మూతులకి, గుడ్డలు కట్టుకుని, ఒక సెంటు బుడ్డి మీదగుమ్మరించుకుని ఆ తప్పాల బుజాల మీదమోసుకుంటూ, గోదావరివేపు బయలుదేరారు. నిద్దర్లో మనుషులు కలవరించారు. కేకలు పెట్టారు. తొందరగా వెళ్ళి, శేషయ్య మెట్లదగ్గిర నావ తీసుకుని నీళ్ళ మధ్యకుపోయి గిన్నె పొళంగా గోదావరిలో పడేశాం. నీళ్ళల్లో పిండి పారపోసి గిన్నె తెచ్చుకోవాలని బుద్ధి పుట్టింది. కాని మూతతీస్తే, లోపలినించి ఏమొస్తుందో, ఏదన్నా విషజంతువు బయలుదేరుతుందేమో అని భయమేసింది. రెండు రోజుల్లో శేషయ్య మెట్ల గుమ్మెత్తిపోయింది. ఒక్కడూ నీళ్ళు ముంచుకోరు. ఏదో చాలా వుపద్రవం రాబోతుందని వూళ్ళో పుకారు. రైలు బ్రిడ్జిమీద, రూల్సుకి వ్యతిరేకంగా, ముప్పై మైళ్ళ వేగంతో పోతూంది. పెద్ద పెద్ద చేపలు చచ్చి తేలుతున్నాయి. కాని ఒక్కరూ వాటిని ముట్టుకోరు. గోదావరి దాటే పిట్టలు గిరగిర తిరిగి నీళ్ళల్లో పడుతున్నాయి. చివరికి పడవలూ, వలలూ వేసుకుని, గోదావరికెలికి, గిన్నెని పట్టి బయటికి తీశారు. యెట్టా కనుక్కున్నారో, ఏమో హాయిగా నిద్రపోతున్న ఇంటిల్లిపాదికి అర్ధరాత్రి హఠాత్తుగా మెళుకువ వొచ్చింది. వూపిరి పీలవడం అసాధ్యమై తంటాలు పడ్డాం. వెంటనే లేచి లాంతర్లు వెలిగించి ఆ వుపద్రవం ఏమిటని వెడితే, అరుగు మీద ఆ గిన్నె వుంది. వెంటనే ఆ గిన్నెని తీసికెళ్ళి వూరి బయట దూరంగా స్మశానంలో నిలువు లోతున గుంట తీసి పాతిపెట్టించాము. మర్నాటికి కలెక్టరికీ, ఛైర్మన్‌కీ పెద్ద మాస్టరు అర్జీలు వెళ్ళాయి. వాసనకి దెయ్యాలన్నీ లేచి స్మశానంలోంచి వూళ్ళోకి బయలుదేరాయట. మునిసిపాలిటీ వారు మమ్మల్ని బలవంతం చేసి, ప్రాసిక్యూషన్ చేస్తామని బెదిరించి, ఆ గిన్నె తవ్వించారు. చివరకి ఒక మంచి సంగతి ఆలోచించాము.

అనంతపురంలో మేము ఒకరికి అయిదు వేలు బాకీ. ఆయన పేర దీన్ని బంగీకట్టి పోస్టాఫీసుకు తీసికెళ్ళాము. యిర వయి రూపాయలు లంచమిస్తేగాని ఆ గుమస్తా బంగీ తీసుకోలా. ఆ రోజు మధ్యాహ్నం నుంచి పోస్టాఫీసుకి సెలవు. ఆ సాయంత్రం రైలు గోదావరి స్టేషన్ని అరమైలు ముందే ఆగింది మరతిప్పినా ఇంజన్ కదలలేదు. చివరికి యేం చేశారో తెలియదు. వార్తా పత్రికల్లో మాత్రం యెన్నడూ లేనిది అనంతపురంలో ప్లేగు మొదలుపెట్టిందని చదివాము. ఆయన ఇంతవరకూ అప్పుకోసం అడగలేదు. ఆయనకి ఆరుగురు కొడుకులూ పది మంది మనమలూ వున్నారు. వాళ్ళెవరూ ఇంతవరకు మాకు వుత్తరం రాయలేదు.

మబ్బులేని వాన

హరికథా పితామహులు ఆదిభట్ల నారాయణదాసుగారు మంచి హాస్యశీలి మాత్రమే కాదు. రసికులు కూడా! ఒకసారి ఆయన నెల్లూరు వెళ్ళినపుడు ''నెల్లూరు నెరజాణలు'' అంటారు కదా, అదెంత వరకు నిజమో చూద్దామని నగర సందర్శన మొదలెట్టారు. ఎక్కడైనా నెరజాణలు కనిపిస్తారేమోననే ఆశతో పరిశీలనగా చూస్తూ వీధి వెంట నడుస్తున్నారు. నారాయణదాసుగారిని ఆకర్షించాలనుకున్న ఒక ''నెరజాణ'' గుమ్మంలో నిలబడి వారి మీద చెంబెడు నీళ్ళు చిలకరించి ''మబ్బు లేని వాన'' అంటూ కిలకిలా నవ్వింది. దాసుగారికి ఆశ్చర్యం, కోపం ముంచుకు వచ్చాయి. ఒక్క అంగలో ఆమెని సమీపించి వీపు మీద పిడిగుద్దు వేసి ''ఉరుములేని పిడుగు'' అంటూ రోడ్డు మీదకు వచ్చారు. దాసు గారి సమాధానం రుచి చూశాక నెల్లూరు నెరజాణ స్థితి ఏమిటో రసజ్ఞులైన పాఠకులు వూహించుకోగలరు.

చీకటిలో అరసున్న

కట్టమంచి రామలింగారెడ్డి గారు విద్యా శాఖాధికారిగా పని చేస్తున్న రోజుల్లో ఓసారి ఒక హైస్కూలుని సందర్శించారు. రెడ్డిగారు తనిఖీ చేస్తున్న క్లాసులో తెలుగు మాష్టారు 'చీకటి' అనే పదాన్ని బోర్డు మీద రాసి చూసుకుని ఒక విద్యార్థిని అడిగారు. ఆ విద్యార్థి రాశాడు. ''అర సున్నా వుండాలని తెలియదూ'' అని గద్దించాడు ఆ విద్యార్థిని మాష్టారు.

''అసలే చీకటి కదా! ఇక దానిలో అరసున్నా వున్నా కనిపించదులెండి'' అన్నారు రెడ్డిగారు. తెలుగు మాష్టారుకి ఏం మాట్లాడాలో అర్థం కాలేదు ఆ తర్వాత.